**KRISHNA DISTRICT COMMON EXAMINATION BOARD**
**SECOND LANGUAGE - TELUGU (09T) - 10th Class**
**CYCLE EXAM-I**

సమయం :1.00 గంట. విద్యార్థి పేరు: మార్కులు : 20

---

1. ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానములు గుర్తించండి. 5×1 = 5 మా
 1. అతిధులను సన్మానించాలి. (గీత గీసిన పదం ఏ భాషాభాగమో గుర్తించండి) ( )
 అ. సర్వనామం ఆ. క్రియ ఇ. అవ్యయం
 2. ప్రభుత్వాలు ప్రజలు యోగక్షేమాలు కోసం సేవలందిస్తాయి. (సమానపదం గుర్తించండి)
 అ. ద్వంద్వ సమాసం ఆ. ద్విగు సమాసం ఇ. అవ్యయీభావ సమాసం ( )
 3. రాతిరి తొందరగా నిద్రపోవటం మంచిది (గీత గీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించండి)
 అ. యాత్ర ఆ. రాత్రి ఇ. జాతర ( )
 4. వంట నలుని చేత చేయబడింది. (ఏవిధమైన వాక్యమో గుర్తించండి) ( )
 అ. కర్మణీ వాక్యం ఆ. కర్తరి వాక్యం ఇ. పై రెండూ
 5. మా అమ్మ నన్ను పిలిచింది. ఈ వాక్యం ఏ పురుష కథనమో గుర్తించండి. ( )
 అ. ప్రధమ పురుష ఆ. మధ్యమ పురుష ఇ. ఉత్తమ పురుష

2. క్రింది గాంధీ గారి బోధనలు చదవండి. ప్రశ్నలకు సమాధానములు గుర్తించండి. 5×1=5

నేను నాలో ఉన్నట్లు చెప్పుకునే సుగుణాలు సత్యనం, అహింస, మానవాతీత శక్తులున్నట్లు చెప్పుకోజాలను. అటువంటి వాటిని నేను కోరుకోను. సిసలైన మతం సంకుచితమైన పిడివాదం కాదు. అది భగవంతునిలో విశ్వాసం ఉంచటం. భగవంతుని సన్నిధిలో జీవించటం. అంటే భావి జీవితంలో , సత్యంలో, అహింసలో విశ్వాసం ఉండటం అని అర్థం. అత్మగతమైన ఈ విషయాల పట్ల నేడు ఒక రకమైన నిర్లక్ష్య భావన నెలకొని ఉంది. ఆలోచనలో సత్యం, వాక్కులో సత్యం, కార్యాచరణలో సత్యం ఉండాలి. సత్యం లేనిచోట సిసలైన జ్ఞానం ఉండదు.

ప్రశ్నలు:

6. గాంధీ గారిలో ఏయే సుగుణాలు ఉన్నాయి? 7. సంకుచితమైన పిడివాదం కానిది ఏమిటి?
8. ఏయే విషయాల్లో సత్యం ఉండాలి? 9. సత్యం లేనిచోట ఏమి ఉండదు?
10. గాంధీ గారిలో ఎటువంటి శక్తులు లేవు అన్నారు?

3. ఈ క్రింది ప్రశ్నలకు 4 వాక్యాల్లో సమాధానములు రాయండి. 3×2 = 6మా

11. పరహితునకు ఎదురులేదు అని ఎందుకు అంటారు?
12. "చిమ్మ చీకటి రాత్రి శిధిలమై పోయింది" అని కవి అనడంలో ఉద్దేశ్యం ఏమిటి?
13. సంస్కృతంలో వ్యాసం రాయమంటే "గిడ్ గిడ్" అని 10 పుటలు రాసిన సుబ్రమణ్యం మహా విద్వాంసుడు ఎలా అయ్యాడు?

4. ఈ క్రింది ప్రశ్నల్లో ఒక దానికి 10 వాక్యాల్లో సమాధానములు రాయండి. 1×4 = 4 మా

14. "అతిధిదేవోభవ" ఈ వాక్యాన్ని సమర్ధిస్తూ రాయండి.
15. "నవోదయం" పాఠం నుండి మీకేమి అర్థమయిందో సొంత మాటల్లో రాయండి.

××=×=×=×